19-12-2023 ప్రాత:మురళి ఓంశాంతి "బాప్ దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - సేవా వృద్ధి కొరకు కొత్త- కొత్త విధానాలను కనుగొనండి, గ్రామ-గ్రామాలకు వెళ్ళి సేవ చేయండి, సేవ చేయడానికి జ్ఞానం యొక్క పరాకాష్ఠ కావాలి"

ప్రశ్న:- బుద్ధితో పాత ప్రపంచాన్ని మర్చిపోతూ ఉండాలి - దీనికి సహజమైన యుక్తి ఏమిటి?

జవాబు:- ఇంటిని ఘుడియ-ఘుడియ స్మృతి చేయండి. ఇప్పుడిక మృత్యులోకం నుండి లెక్కాచారాలను తీర్చుకుని అమరలోకంలోకి వెళ్ళాలి అన్నది బుద్ధిలో ఉండాలి. దేహము నుండి కూడా బికారులుగా అవ్వాలి, ఈ దేహము కూడా నాది కాదు - ఇటువంటి అభ్యాసం ఉన్నట్లయితే పాత ప్రపంచాన్ని మర్చిపోతారు. ఈ పాత ప్రపంచంలో ఉంటూ మీ పరిపక్వ అవస్థను తయారుచేసుకోవాలి. ఏకరస అవస్థ కొరకు శ్రమించాలి.

పాట:- మాతా, ఓ మాతా...

ఓం శాంతి. జగదాంబ యొక్క మహిమ భారత్ లో ఎంతగానో ఉంది. జగదాంబ గురించి భారతవాసులకు తప్ప ఇంకెవరికీ తెలియదు. పేరు విన్నారు, వారిని ఈవ్ అనగా బీబీ అని కూడా అంటారు. ఇప్పుడు పిల్లలైన మీ బుద్ధిలో ఉంది - బీబీ మరియు యజమాని లేకుండా రచన అయితే రచించడం జరగదు. తప్పకుండా జగదాంబ ప్రకటితమవ్వాల్సి ఉంటుంది . తప్పకుండా ఒకప్పుడు ఉండేవారు కదా, అందుకే గాయనం చేస్తారు. భారత్ యొక్క మహిమ ఎంతగానో ఉంది. భారత్ ను స్వర్గము అని కూడా అంటారు, అలాగే భారత్ యే ప్రాచీనమైనదని కూడా వారికి తెలుసు, అందుకే తప్పకుండా స్వర్గము ఉండాలి. ఈ విషయాలు ఈశ్వరీయ సంతానమైన మీరు తప్ప ఇంకెవరూ అర్థం చేసుకోలేరు. ఎవరైతే కల్పపూర్వం అర్థం చేసుకున్నారో, వారే వస్తూ ఉంటారు. ప్రదర్శినీ జరుగుతుంది. కల్పక్రితం కూడా చేసి ఉంటాము అని భావిస్తారు. అందరికీ అర్థం చేయించేందుకు పదాలు చాలా బాగున్నాయి. మీరు పవిత్ర ఆత్మలు, పవిత్రత ద్వారా మీరు లైట్ కిరీటాన్ని పొందుతారు. మరియు ఇంకొకటి, ఎవరైతే దాన-పుణ్యాలను చేస్తారో, వారిని పుణ్యాత్ములు అని అంటారు. వారిని ఇంగ్లీషులో ఫిలాంత్రోఫిస్ట్ అని కూడా అంటారు. పవిత్రమైనవారిని పైస్ లెస్ అని అంటారు. అవి వేర్వేరు పదాలు. భారత్ లో దాన-పుణ్యాలు ఎంతగానో జరుగుతాయి కానీ తరచుగా గురువులకు దానం చేస్తారు. అయితే వారిని పవిత్ర ఆత్మలు అని అనవచ్చు, కానీ పుణ్యాత్మలు అని అనలేరు. వారు దాన-పుణ్యాలు చేయరు, వారు దాన-పుణ్యాలు తీసుకుంటారు. కావున వీరందరి నుండి బుద్ధియోగం తెగిపోయి తండ్రితో జోడించబడాలి, దీని కొరకు తండ్రి అర్థం చేయించవలసి ఉంటుంది - ఇది కరెక్ట్ కాదు, వీరందరి ఉద్ధరణ నేను చేస్తాను అని. మీరు జ్ఞానసాగరుని నుండి వెలువడిన జ్ఞానగంగలు. వాస్తవానికి గంగ అన్న పదము రైట్ కాదు కానీ గాయనం కొనసాగుతూ వస్తుంది, అందుకే పోల్చడం జరుగుతుంది. తండ్రి వచ్చి పాత ప్రపంచపు పాత వస్తువులన్నింటినీ కొత్తగా తయారుచేస్తారు. స్వర్గము అనేది కొత్తది. కొత్తదాని గురించిన సమాచారము తండ్రికే తెలుసు, ప్రపంచానికి తెలియదు.

భగవానువాచ ఉంది కానీ గీతలో శ్రీకృష్ణుని పేరు వేయడంతో అందరి బుద్ధియోగం తెగిపోయింది, అందుకే సర్వవ్యాపి అని అనేసారు. శ్రీకృష్ణునితో అనేకుల బుద్ధియోగము ఉంది, ఎక్కడెక్కడైతే గీతకు గౌరవము ఉంటుందో, అక్కడ శ్రీకృష్ణునికి గౌరవమున్నట్లు. వాస్తవానికి తండ్రి మహిమ యొక్క టోపీ బిడ్డ పైకి వచ్చేసింది. ఇది కూడా డ్రామాలో రచింపబడి ఉంది. ఈ విషయాలను తండ్రి వచ్చి అర్థం చేయిస్తారు.

బాబా పదే-పదే అర్థం చేయిస్తారు - ఎవరైనా వచ్చినప్పుడు వీరితో మీ సంబంధము ఏమిటి అని ప్రతి ఒక్కరినీ అడగండి. బాబా మంచి ప్రశ్నావళిని తయారుచేసారు. సేవ అయితే చాలా బాగా జరగగలదు. సేవ అనేది జగదాంబ మందిరంలో చాలా బాగా జరగగలదు, అక్కడికి వెళ్ళి - వీరు జగదాంబ, సృష్టిని రచించే మాత అని అర్థం చేయించండి. వారు ఏ ప్రపంచాన్ని రచిస్తారు? తప్పకుండా కొత్త ప్రపంచాన్నే రచిస్తారు. అచ్చా, ఈ మాతకు తండ్రి ఎవరు? ఆమెకు జన్మ ఎవరిచ్చారు? మనుష్యులు ముఖవంశావళి అర్థాన్ని కూడా అర్థం చేసుకోరు. ఆమెకు పరమపిత పరమాత్మయే జన్మనిచ్చారని మీకు తెలుసు. పిల్లలైన మీరే అర్థం చేయించవలసి ఉంటుంది. జగదాంబ ముఖవంశావళి, కానీ ఎలా? పరమపిత పరమాత్మ అయితే నిరాకారుడు, బ్రహ్మ తనువు ద్వారా అని అర్థం చేయించడం జరుగుతుంది. ఏ విధంగా పరమపిత పరమాత్మ వచ్చి ఈ బ్రహ్మను దత్తత తీసుకున్నారో, అలాగే ఈ కూతురిని కూడా దత్తత తీసుకున్నారు. ఈ విషయాలు అందరి బుద్ధిలో స్థిరంగా నిలవవు. పదే-పదే మర్చిపోతారు. పిల్లలు ఎంతో సేవ చేయవచ్చు. జగదాంబ

మందిరంలో పరిచయాన్ని ఇవ్వాలి, తద్వారా వారి బుద్ధియోగము కూడా తండ్రితో జోడించబడుతుంది. జగదాంబ కూడా వారితో యోగాన్ని జోడిస్తారు, కావున మనం కూడా వారితో యోగాన్ని జోడించాలి. కింద జగదాంబ తపస్యలో కూర్చున్నారు, వారి మందిరము పైన ఉంది. కింద రాజయోగ తపస్యను చేస్తున్నారు, మళ్ళీ సత్యయుగంలో రాజ-రాజేశ్వరిగా, స్వర్గాధిపతిగా అయ్యారు. ఇప్పుడిది కలియుగము. మళ్ళీ ఎప్పుడైతే తపస్యలో కూర్చుంటారో, అప్పుడే స్వర్గాధిపతిగా అవుతారు కదా. మీ బుద్ధిలో ఈ జ్ఞానమంతా ఉండాలి. ఈ సత్యమైన సలహాను మనుష్యులకు ఇవ్వడం జరుగుతుంది. మీరు ప్రతి ఒక్కరి పరిచయాన్ని ఇస్తారు. కానీ అందరి బుద్ధిలోనూ అంత త్వరగా ఏమీ కూర్చోదు. ఎప్పుడైతే సేవలో నిమగ్నమవుతారో, అప్పుడు బుద్ధిలో కూర్చుంటుంది. చిత్రాలు కూడా చాలా బాగా తయారై ఉన్నాయి. లక్ష్మీ-నారాయణుల మందిరాలకు వెళ్ళి అర్థం చేయించవచ్చు. బాబా అంటారు - నా భక్తులకు వినిపించండి. భక్తులు తప్పకుండా మందిరాలలోనే లభిస్తారు. వారికి ప్రేమగా అర్థం చేయించండి - ఈ లక్ష్మీ-నారాయణుల చిత్రాలేవైతే ఉన్నాయో, వారు స్వర్గాధిపతులుగా ఉండేవారని వారి గురించి అందరూ అంటారు. అచ్ఛా, మరి ఇప్పుడు ఇది ఏమిటి? తప్పకుండా కలియుగము అని అంటారు. కలియుగంలో దుఃఖమే దుఃఖము ఉంది, మరి వీరికి రాజ్యాధికారము ఎలా లభించింది? ఇది మీకు తెలుసు, కావున మీరు అందరికీ వినిపించవచ్చు. ఒక్కరికి అర్థం చేయిస్తే, ఇక సత్సంగము ఏర్పడుతుంది. అప్పుడు అందరూ - మా వద్దకు రండి అని అంటారు. మందిరాలలో పెద్ద మేళాలు జరుగుతాయి. రాముని మందిరాలకు కూడా వెళ్ళి వారి కర్తవ్యం గురించి చెప్పవచ్చు. నెమ్మది-నెమ్మదిగా యుక్తిగా అర్థం చేయించాలి. చాలామంది పిల్లలు - బాబా, మేము ఇలా-ఇలా అర్థం చేయించాము అని రాస్తారు. ఒకరికి అర్థం చేయించడం వలన మళ్ళీ ఇతరులు - మా ఇంట్లో కూడా 7 రోజులు భాషణ జరిగితే బాగుంటుంది అని ఆహ్వానిస్తారు, మళ్ళీ అక్కడి నుండి ఇంకెవరో వెలువడుతారు. ఎవరైనా ఆహ్వానించినప్పుడు వారికి ఎలా అర్థం చేయించాలంటే, వారు విడిచిపెట్టకూడదు. భాషణ చేయడం ద్వారా చుట్టుపక్కల ఉన్న మిత్ర-సంబంధీకులు మొదలైనవారు కూడా వోగవుతారు. అలాగే వృద్ధి జరుగుతుంది. సెంటర్ కు అంతమంది రాలేరు. ఇది మంచి యుక్తి. ఈ విధంగా కష్టపడాలి. కష్టపడే విధానము ఎవరికో అరుదుగా వస్తుంది. జ్ఞానము యొక్క పరాకాష్ఠ కావాలి. బాబా ఎంతదూరం నుండి మనకు నేర్పించేందుకు వచ్చారు. ఒకవేళ సేవ చేయకపోతే ఉన్నత పదవిని ఎలా పొందుతారు? స్కూల్ లో పిల్లలు చాలా మంచి చమత్కారం కలవారిగా ఉంటారు, గెంతులు వేస్తూ ఉంటారు. ఇది కూడా చదువే, ఇది అద్భుతమైన చదువు - ఇక్కడ వృద్ధులు, యువకులు, పిల్లలు అందరూ చదువుతారు. పేదవారికి ఇది ఇంకా మంచి అవకాశము. సన్యాసులు కూడా వాస్తవానికి పేదవారే. ఎంతో గొప్ప-గొప్ప ధనవంతులైన మనుష్యులు తమ వద్దకు పిలుస్తారు. సన్యాసులు ఇళ్ళు-వాకిళ్ళను వదిలారు, బికారిగా అయ్యారు. వారి వద్ద ఏమీ లేదు. మీరు కూడా ఇప్పుడు బికారిగా ఉన్నారు, తర్వాత రాకుమారులుగా అవుతారు. వారు కూడా బికారులే, ఇక్కడ ఇది పవిత్రతకు సంబంధించిన విషయము. మీ వద్ద ఇంకేమీ లేదు. మీరు దేహాన్ని కూడా మర్చిపోతారు. దేహ సహితంగా సర్వస్వాన్నీ త్యజించి ఒక్క తండ్రికి చెందినవారిగా అవుతారు. ఎంతగా ఒక్క తండ్రిని స్మృతి చేస్తారో, అంతగా ధారణ జరుగుతుంది. ధారణ ఏకరసంగా జరగాలి అంటే కష్టపడాల్సి ఉంటుంది. మనం బాబా వద్దకు వెళ్ళాలి, మరి ఈ పాత ప్రపంచము గురించి ఆలోచనలను ఎందుకు చేయాలి. ఎప్పటివరకైతే పరిపక్వ అవస్థ తయారవ్వదో, అప్పటివరకు ఈ పాత ప్రపంచము, పాత శరీరంలోనే ఉండాలి.

ఇప్పుడు మీరు గృహస్థ వ్యవహారంలో ఉంటూ పవిత్రంగా అవ్వాలి. ఈ మృత్యులోకము నుండి లెక్కాచారాలు సమాప్తమవుతాయి. ఇప్పుడిక అమరలోకంలోకి వెళ్ళాలి. ఇంటిని ఘడియ-ఘడియ స్మృతి చేయడం ద్వారా పాత ప్రపంచాన్ని మర్చిపోతూ ఉంటారు. చెప్పండి - గీతలో బాబా ఏమి చెప్పారు? భగవంతుడిని బాబా అని అంటారు. నిరాకార బాబా అంటారు - నన్నొక్కరినే స్మృతి చేయండి. యోగాగ్ని ద్వారా మీ వికర్మలు వినాశనమవుతాయి. భగవంతుని మహావాక్యాలు ఉన్నాయి - ఈ పాత ప్రపంచాన్ని మరియు పాత దేహాన్ని కూడా విడిచిపెట్టండి. దేహీ-అభిమానులుగా అయి నిరంతరము బాబాను స్మృతి చేయండి. భగవంతుడు నిరాకారుడు. ఆత్మ శరీరాన్ని ధరించి టాకీగా అవుతుంది. బాబా గర్భం ద్వారా జన్మ తీసుకోరు. వారికి శివ అన్న పేరు ఒక్కటే ఉంది. బ్రహ్మ, విష్ణు, శంకరులకు తమ సూక్ష్మ శరీరాలు ఉన్నాయి. వీరు నిరాకార పరమపిత పరమాత్మ. వీరి పేరు శివ. వారే జ్ఞానసాగరుడు. బ్రహ్మ, విష్ణు, శంకరులను రచయిత అని అనరు. రచయిత అని ఒక్క నిరాకారుడినే అంటారు. వారు మళ్ళీ సాకార రచనను ఎలా రచించాలి? కావున వారు వచ్చి బ్రహ్మ ద్వారా అర్థం చేయిస్తారు. శ్రీకృష్ణుడైతే కాలేరు. బ్రహ్మ చేతిలోనే వేద-శాస్త్రాలను చూపిస్తారు. బ్రహ్మ ద్వారా స్థాపన అని అంటూ ఉంటారు కూడా, బ్రహ్మ ద్వారా అన్నీ శాస్త్రాల సారాన్ని వినిపిస్తారు. నిరాకారుడు, సాకారుని ద్వారా వినిపిస్తారు. ఈ విషయాలను మంచి రీతిలో ధారణ చేయవలసి ఉంటుంది. భగవానువాచ - నేను రాజయోగాన్ని నేర్పిస్తాను. వినాశనం కన్నా ముందే స్థాపన కూడా తప్పకుండా జరగాలి.

మొట్టమొదట జరిగేది స్థాపన. చాలా స్పష్టంగా వ్రాస్తూ ఉంటారు. బ్రహ్మ ద్వారా సూర్యవంశ స్థాపన. వివరణలో చాలా మంచి రహస్యము ఉంది కానీ ఎవరైనా కష్టపడి సేవలో నిమగ్నమవ్వాలి. సేవలో నిమగ్నమైనట్లయితే ఇక ఆనందం కలుగుతుంది. మమ్మా-బాబాకు కూడా సేవలో ఆనందం కలుగుతుంది. పిల్లలు కూడా సేవ చేయాలి, మమ్మానైతే మందిరాలలోకి తీసుకువెళ్ళరు. మమ్మాకు ఎంతో మహిమ ఉంది, పిల్లలైతే వెళ్ళవలసి ఉంటుంది. బాబా అంటారు, వానప్రస్థుల వద్దకు వెళ్ళి - ఎప్పుడైనా గీతా అధ్యయనం చేసారా? గీతా భగవంతుడు ఎవరు? అని మొదట ప్రశ్నించి, ఆ తర్వాత అర్థం చేయించండి. భగవంతుడు ఒక్క నిరాకారుడే. సాకారుడిని భగవంతుడు అని అనరు. భగవంతుడు ఒక్కరే. ఇందులో సేవకి సంబంధించి విచార సాగర మంథనము ఎంతగానో జరగాలి. ప్రాక్టీస్ చేయాలనుకుంటే బయటకు వెళ్ళి ట్రయల్ వేయాలి. జగదాంబను దర్శించుకునేందుకు రోజూ వస్తారు. త్రివేణి వద్దకు కూడా మనుష్యులు ఎంతగానో వెళ్తారు. అక్కడికి కూడా వెళ్ళి సేవ చేసినట్లయితే, భాషణ చేసినట్లయితే ఎంతోమంది వొగవుతారు. మా వద్దకు వచ్చి సత్సంగము చేయండి అని ఆహ్వానిస్తూ ఉంటారు. బాబా-మమ్మా ఎక్కడికీ వెళ్ళలేరు, పిల్లలు వెళ్ళగలరు. బెంగాల్ లో కాళీ మందిరము ఉంది, అక్కడ కూడా ఎంతో సేవ చేయవచ్చు. కాళి ఎవరు? ఈ విషయంపై భాషణ చేయండి. కానీ ధైర్యము కావాలి. ఎవరు అర్థం చేయించగలరు అనేది బాబాకు తెలుసు. ఎవరిలోనైతే దేహ-అభిమానము ఉంటుందో, వారేమి సేవ చేయగలరు? సేవ బుజువును ఇవ్వరు. సేవను ఒకవేళ పూర్తిగా చేయకపోతే పేరును అప్రతిష్ఠపాలు చేస్తారు. యోగిలో శక్తి చాలా బాగుంటుంది. అర్థం చేయించేందుకు ఎన్నో పాయింట్లు ఇస్తూ ఉంటారు. కానీ మంచి-మంచి మహారథులు కూడా మర్చిపోతారు. సేవ అయితే ఎంతో ఉంది, దీనిని అనంతమైన సేవ అని అంటారు, వారు గౌరవాన్ని కూడా ఎంతో పొందుతారు. ముఖ్యమైనది పవిత్రతకు సంబంధించిన విషయము. నడుస్తూ-నడుస్తూ పడిపోతారు. లౌకిక తండ్రి నుండి ఎప్పుడూ ఎవ్వరికీ నిశ్చయం తెగదు. ఇక్కడ బాబా వద్ద జన్మ తీసుకుంటారు, మళ్ళీ ఇటువంటి తండ్రిని ఘడియ-ఘడియ మర్చిపోతారు ఎందుకంటే వీరు విచిత్రుడు, ఈ తండ్రికి చిత్రము లేదు. తండ్రి అంటారు - నన్ను స్మృతి చేయండి మరియు మీరు పవిత్రంగా అవ్వండి, అప్పుడు నా వద్దకు వచ్చేస్తారు. నేనే 84 జన్మల పాత్రను అభినయించాను అని ఆత్మ భావిస్తుంది. ఆత్మలో పాత్ర నిశ్చయించబడి ఉంది. శరీరంలో పాత్ర ఏమైనా ఉందా. ఇంత చిన్నని ఆత్మలో ఎంత గొప్ప పాత్ర ఉంది! బుద్ధిలో ఈ నషా ఎంతగా ఉండాలి, వ్యవహారంతోపాటు ఈ సేవ కూడా చేయవచ్చు. మాతాపితలైతే ఎక్కడికీ వెళ్ళరు. పిల్లలు ఎక్కడికైనా వెళ్ళి సేవ చేయవచ్చు. పిల్లలనే లక్కీ సితారలు అని అంటారు. అచ్ఛా!

మధురాతి-మధురమైన జ్ఞాన లక్కీ సితారలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. దేహాభిమానాన్ని వదిలి సేవ చేయాలి. విచార సాగర మంథనము చేసి అనంతమైన సేవకు బుజువును ఇవ్వాలి.

2. ఈ మృత్యులోకం నుండి పాత లెక్కాచారాలన్నింటినీ సమాప్తం చేసుకోవాలి. పాత దేహము మరియు పాత ప్రపంచాన్ని బుద్ధితో మర్చిపోతూ ఉండాలి.

వరదానము:- ఒక్కరి స్మృతి ద్వారా ఏకరస స్థితిని తయారుచేసుకునే ఉన్నత పదవికి అధికారీ భవ

ఏకరస స్థితిని తయారుచేసుకునేందుకు సదా ఒక్కరి స్మృతిలోనే స్థితులవ్వండి. ఒకవేళ ఒక్కరికి బదులుగా ఇంకెవరైనా గుర్తొచ్చినట్లయితే ఏకరస స్థితికి బదులుగా బహురస స్థితి ఏర్పడుతుంది. ఏ సమయంలోనైతే ఇతర రసాలు ఆకర్షిస్తాయో, అదే సమయంలో మీ అంతిమ స్థితి వచ్చినట్లయితే ఉన్నత పదవి లభించదు, అందుకే ప్రతి సెకెండు అటెన్షన్ పెట్టండి. సదా 'ఒక్కటి' అన్న పాఠము పక్కాగా ఉండాలి - ఒక్క తండ్రి, ఒకే సంగమ సమయము ఉంది మరియు ఏకరస స్థితిలో ఉండాలి, అప్పుడు ఉన్నత పదవికి అధికారము లభిస్తుంది.

స్లోగన్:- శుద్ధ సంకల్పాల భోజనాన్ని స్వీకరించేవారే సత్యాతి-సత్యమైన వైష్ణవులు.